

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 49 | గురువారం 28, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఉంగాండా మహిళలో
# ఎబోలా లక్షణాలు



- బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు
- ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స

బెంగళూరు, (ప్రజా సీమ) మే 27: ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు.

మిగతా 2లో

## పెరుగుతున్న
# ఎండల తీవ్రత



- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన

న్యూఢిల్లీ, (ప్రజా సీమ) మే 27:దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం

మిగతా 2లో

## సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు
# తెలుగుదేశం నాంది

- టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే
- పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి
- మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
- మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత
- ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- మహానాడు మోడల్ మారింది తప్ప..విధానం మారలే
- వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం
- మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు



అమరావతి,(ప్రజా సీమ) మే 27 : విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరినీచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు.

మిగతా 2లో

# కొచ్చిన్ మినరల్స్ లిమిటెడ్ కేసు

## మాజీ సిఎం పినరయ్ నివాసాలపై ఇడి దాడులు



తిరువనంతపురం,(ప్రజా సీమ) మే 27: కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు దిగింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కేసులో భాగంగా సోదాలు చేపట్టింది. మాజీ సీఎం నివాసంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. రూ.1.72 కోట్ల ఈ మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీ 2018–2019 మధ్యకాలంలో మాజీ సీఎం విజయన్ కుమార్తె టి.వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి ఎలాంటి సేవలు అందించలేదు. అయినప్పటికీ సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి రూ.1.72 కోట్లు అక్రమంగా చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, 2024లో ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు

మిగతా 2లో

## గొడ్డలి పార్టీ కుట్రలను
# ఎప్పుడు గమనిస్తుండాలి

- సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేసిన చరిత్ర వారిది
- డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారు
- పదో తరగతి పేపర్ లీక్ చరిత్ర వారిదని మరచిపోవద్దు
- మహానాడులో వైసిపి తీరును ఎండగట్టిన లోకేశ్



అమరావతి, (ప్రజా సీమ) మే 27: గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని.. జగన్ అండ్ కో డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేశారని ధ్వజమెత్తారు. జగన్ బాబాయి, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని గొడ్డలితోనే కదా చంపారు... అందుకే వైసీపీని గొడ్డలి పార్టీ అని పిలుస్తున్నామని విమర్శించారు. గత మహానాడులో 6 శాసనాలు ప్రవేశపెట్టామని.... వీటిని మనం ఎప్పుడు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో లోకేశ్

మిగతా 2లో



## ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు
# సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్!

- ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ చట్టబద్ధం

న్యూఢిల్లీ,(ప్రజా సీమ) మే 27 : ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు బుధవారం సంచలన తీర్పునిచ్చింది. సాధారణ సవరణ విధానానికి భిన్నంగా ఉందనే ఒకే ఒక్క కారణంతో ఈ ప్రత్యేక ప్రక్రియను రద్దు చేయలేమని స్పష్టం చేసింది. మే 30 నుంచి దేశవ్యాప్తంగా మూడో విడత సవరణలు ప్రారంభం కానున్న తరుణంలో

మిగతా 2లో

# పెడన పట్టణం లో మొదటి రోజు ఘనంగా మహానాడు వేడుకలు

పెడన (ప్రజా సీమ): మే27:టీడీపీ శాసన సభ్యులు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీని ఆవిష్కరించిన కీ శే నందమూరి తారక రామా రావు జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి టీడీపీ 2026 మే 27,28 తేదీలలో మహానాడు వేడుకలు పెడన పట్టణం 6వ క్లస్టర్ పరిధిలో సీనియర్ నాయకులు ముఖ్య అతిథిగా బొడ్డు వేణుగోపాలరావు హాజరవ్వగా, సంప్రదాయం ప్రకారం జెండా ఆవిష్కరణ పట్టణ పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య చేయగా పార్టీ నాయకులు కార్యకర్తలు,యువత నినాదాలు చేయగా అనంతరం ఆన్లైన్ వర్చ్యువల్ సమావేశంలో పాల్గొన్న పట్టణ వార్డు ఇంచార్జులు, బూత్ కన్వీనర్ లు, పెద్దలు, పట్టణ కార్యవర్గ సభ్యులు మరియు వివిధ హోదాలలో గల నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు సమావేశంలో పాల్గొని పార్టీ నాయకులు అధ్యక్షులు వారి ప్రసంగాలతో వివిధ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరించారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

## కొచ్చిన్ మినరల్స్ లిమిటెడ్ కేసు

మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున ఈడీ అధికారులు తిరువనంతపురం లోని పినరయి విజయన్ అద్దె నివాసం, కన్నూర్‌లోని ఆయన కుటుంబ నివాసం, కోజికోడ్‌లోని మాజీ పర్యాటక శాఖ మంత్రి పి.ఎ. మహమ్మద్ రియాస్ నివాసంతో సహా పలుచోట్ల ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో పెద్ద సంఖ్యలో అధికారులతో, కట్టుదిట్టమైన గోప్యత మధ్య ఈ సోదాలు మొదలయ్యాయి.

### ఉంగాండా మహిళలో ఎబోలా లక్షణాలు

మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎ÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు రైతులు ముందుకు రావాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి - భూమిని 365 రోజులు సజీవంగా ఉంచే పీఎండీఎస్ విధానంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి- రసాయన ఎరువుల వినియోగం తగ్గించి భూసారం పరిరక్షించాలి : రైతులకు కలెక్టర్ పిలుపు**



నంద్యాల, (ప్రజా సీమ):రసాయన ఎరువుల అధిక వినియోగంతో భూసారం క్షీణిస్తున్న నేపథ్యంలో రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ఆచరించి భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం దొర్నిపాడు మండలం గుండుపాపల గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్/రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక "షణ్ముఖ గోఆధారిత ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం" (దీ=జ) ను సందర్శించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవామృతాలు, కషాయాలు, బయో ఇన్‌పుట్స్ తయారీ విధానాలను పరిశీలించి నిర్వాహకుడు మహేశ్వర్ రెడ్డిని అభినందించారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 48,500 హెక్టార్లలో 85 వేల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, మొత్తం 3.5 లక్షల మంది రైతుల్లో మరింత మంది ఈ విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యరంగాల ద్వారా జిల్లా జీడీపీలో సుమారు 42 శాతం ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి నిస్సారమవుతోందని ఆందోళన వ్యక్తం చేసిన కలెక్టర్, ముఖ్యంగా డీఏపీ వినియోగంలో నంద్యాల జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో ఉండటం ఆందోళనకరమన్నారు. పంట మార్పిడి విధానాన్ని పాటించకపోవడం, ఒకే రకమైన పంటల సాగు, ఖరీఫ్ అనంతరం భూములను ఖాళీగా ఉంచడం వంటి కారణాల వల్ల కూడా భూసారం దెబ్బతింటోందన్నారు. పీఎండీఎస్ విధానం ద్వారా భూమిని 365 రోజులు పచ్చదనంతో కప్పి ఉంచడంతో పాటు నేలలో సూక్ష్మజీవుల పెరుగుదల, తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడుతాయని కలెక్టర్ వివరించారు. .

# తాడేపల్లిగూడెం రూరల్ పోలీసు స్టేషన్ కు నూతన మహేంద్ర బొలెరో వాహనాన్ని బహుకరించిన ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం శాసన సభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్

భీమవరం,(ప్రజా సీమ): తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు గస్తీ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు తన సొంత నిధులతో అత్యాధునిక మహేంద్ర బొలెరో వాహనాన్ని పోలీస్ శాఖకు బహుకరించారు. మే 27, బుధవారం నాడు తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు ఈ నూతన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ పోలీస్ శాఖ బలోపేతానికి, ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు అందిస్తున్న తోడ్పాటును అభినందించారు. గతంలో సిసిటివి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఆయన, నేడు గస్తీ వాహనాన్ని సమకూర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధుల ఇటువంటి సహకారం పోలీసు సిబ్బందిలో నైతిక స్థైర్యాన్ని పెంచడమే కాకుండా, తాడేపల్లిగూడెం పరిధిలో ప్రజలకు మరింత మెరుగైన భద్రతను అందించేందుకు దోహదపడుతుందని జిల్లా ఎస్పీ ఉద్ఘాటించారు. శాసనసభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో తరిస్తున్న పోలీసు శాఖకు రవాణా పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను గమనించి, నా వంతు బాధ్యతగా ఈ వాహనాన్ని అందజేశానని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడే పోలీసు వ్యవస్థకు సహకరించడం మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, పి-4 (ౡ4) కార్యక్రమంలో భాగంగా, తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌కు కూడా మరో నూతన వాహనాన్ని సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకుంటూ, పోలీసు సిబ్బంది ప్రజలకు మరింత చేరువగా నిరంతర సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డీఎస్పీ శ్రీ డి. విశ్వనాథ్ గారు, తాడేపల్లిగూడెం రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. రవి కుమార్ గారు, టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. ఆది ప్రసాద్ గారు, ఎస్సైలు శ్రీ ఎస్. రవికుమార్ గారు, కె. సిహెచ్. స్వామి గార్లు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్!

అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఈసీ అధికారాలపై కోర్టు ముద్ర**

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326తో పాటు 1950 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఈ తరహా ప్రత్యేక సవరణలు చేపట్టే అధికారం ఎన్నికల సంఘానికి ఉందని కోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక సవరణ ద్వారా ఓటరు జాబితా పారదర్శకతను పెంచొచ్చని, ఇది రాజ్యాంగం నిర్దేశించిన ఉచిత, పక్షపాతరహిత ఎన్నికల లక్ష్యానికి లోబడే ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**చట్టాలకు లోబడే ప్రక్రియ**

ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రస్తుతం ఉన్న ఎన్నికల చట్టాలను ఎక్కడా అతిక్రమించడం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21(3) పరిధిలోనే ఎన్నికల సంఘం తన విధులను నిర్వర్తించిందని, అందువల్ల అధికారులు తమ పరిధి దాటి ప్రవర్తించారని చెప్పలేమని కోర్టు తేల్చిచెప్పింది. తొలుత బిహార్‌లో ప్రారంభమైన ఈ విధానాన్ని ఆ తర్వాత ఎన్నికల సంఘం ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింపజేసింది.

**ప్రతిపక్షాల ఆరోపణలకు బ్రేక్ :** కొన్ని నెలలుగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ఎన్నికల సంఘానికి, ప్రతిపక్ష పార్టీలకు మధ్య తీవ్ర స్థాయిలో వివాదం నడుస్తోంది. ఈ సవరణలవల్ల అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోతున్నాయని విపక్షాలు ఆరోపిస్తూ వచ్చాయి. అయితే తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఈ వివాదానికి తెరపడినట్లయింది. మే 30 నుంచి 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో చివరి విడత ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ యథావిధిగా సాగనుంది.

# గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి

పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారని ధ్వజమెత్తారు. 'నీది పదోతగరతి పేపర్ లీక్ చేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫర్డ్‌లో చదివిన చరిత్ర. బోత్ ఆర్ నాట్ సేమ్ బ్రదర్ సైకో. టీచర్లను మేము సింగపూర్ పంపిస్తే.. నువ్వు మద్యం షాపుల ముందు కాపలా పెట్టావ్' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం గడపదాటే లోపల అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీలో సంస్కరణలు తీసుకురావడానికి ఎంతగానో పోరాడామని తెలిపారు. జిల్లాస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయికి పార్టీ ఎదుగుదలకు చాలా పోరాటం చేశామని చెప్పుకొచ్చారు. ఒక మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీదేవిని, ధనుంజయ్‌లను పొలిట్‌బ్యూరోలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆందోళనలకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడా కూడా గేట్లను తాళ్లతో కట్టలేదని తేల్చిచెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఉండొచ్చని.. వాటిని నాలుగు గోడల మధ్య కూర్చుని పరిష్కరించుకోవాలని సూచించారు. 151 సీట్ల నుంచి 11 స్థానాలకు వైసీపీ ఎలా వచ్చిందో చూశామని.. ప్రజల దగ్గరకు టీడీపీ నేతలు వెళ్లాలని.. వారి సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరమని... అందరూ ఈ విషయాన్ని ఆలోచించాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1983లో టీడీపీని ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. 1982లో ఏపీ, బిహార్ తలసరి ఆదాయం ఒకేలాగా ఉండేదని.... టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు తెచ్చిందని ప్రస్తావించారు. తెలుగుదేశం వరుసగా అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రం చాలా అభివృద్ధి చెంది ఉండేదని చెప్పుకొచ్చారు. ఏపీలో నమో అంటే నాయుడు... మోదీ జోడీ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు తనకు అండగా పవన్ కల్యాణ్ నిలిచారని ప్రస్తావించారు. చంద్రబాబు జైలుకు వెళ్తున్నప్పుడు తొలిసారిగా పవన్ ఫోన్ చేశారని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉండటంతోనే విశాఖ ఉక్కు, రైల్వేజోన్ సాధించామని తెలిపారు. కర్నూలుకు హైకోర్టు బెంచి తెస్తామని, రాయలసీమక్కు ÷టైర్ జెట్ పరిశ్రమ తీసుకువచ్చామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# మహానాడు వేళ కలకడలో సందడి చేసిన టీడీపీ శ్రేణులు...

## -కార్యకర్తలతో కలిసి వర్చువల్ లైవ్ ఈవెంట్ వీక్షించిన ఎమ్మెల్యే



కలకడ (ప్రజా సీమ):దివంగత మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నంద మూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరిం చుకుని ప్రతి ఏడాది నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని ఈసారి వర్చువల్ లైవ్ ఈవెంట్ రూపంలో క్లస్టర్ వారీగా నిర్వహించారు.అందులో భాగంగా అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని క్లస్టర్-3 పరిధిలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రసారమైన మహానాడు కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సుడిగాలి పర్యటన

## -10 క్లస్టర్లలో కార్యకర్తలతో కలిసి మహానాడు వీక్షణ.





పీలేరు(ప్రజా సీమ):అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం కార్యకర్తలతో కలిసి వీక్షించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని ఈసారి వర్చువల్ లైవ్ ఈవెంట్ రూపంలో క్లస్టర్ వారీగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటన నిర్వహించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఉదయం 9 గంటల నుంచి నియోజకవర్గ అబ్జర్వర్ మాసారపు సుబ్బయ్యతో కలిసి ఆరు మండలాల్లోని 10 క్లస్టర్లను సందర్శించారు.ప్రతి క్లస్టర్‌లో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రత్యక్ష ప్రసారమైన మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇంధన వినియోగాన్ని క్రమబద్ధీకరించాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచించినట్లు తెలిపారు. ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకాల మేరకు పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలను కార్యకర్తలకు వివరించారు.అలాగే మహానాడులో చంద్రబాబు నాయుడు పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై చేసిన సూచనలను ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వేంపల్లె గంగమ్మ జాతర

## - హాజరైన టిడిపి యువనేత జునైద్ అక్బరీ
## - ఘనస్వాగతం పలికిన బైగారి భారతి రాజా నాయుడు



మదనపల్లె (ప్రజా సీమ) : మండలంలోని వేంపల్లిలో బుధవారం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది.స్థానిక టిడిపి నాయకులు బైగారి భారతీ రాజా నాయుడు ఆహ్వానం మేరకు వారి నివాసానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తన యుడు,టిడిపి యువనేత జునైద్ అక్బరీ విచ్చేశారు.ముందుగా ఆయనకు బైగారి భారతి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భం గా జునైద్ అక్బరీ మాట్లాడుతూ అనురాగాలు, ఆప్యాయతలకు పల్లెసీమలు చిరునామాగా నిలుస్తాయన్నారు.వేంపల్లి ప్రజలు ప్రతి ఏడాది గంగజాతరని ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రతిఇంట సిరిసంపదలు తులతూగాలని ఆకాంక్షించారు.అనంతరం బైగారి భారతి మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.యువ నాయకుడు జునైద్ అక్బరీ తండ్రికి చేదోడువాదోడుగా నిలుస్తున్నారని ప్రశంసించారు.ఒకవైపు గంగ జాతర,మరోవైపు మహానాడు ఒకేసారి రావడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శివప్రసాద్ నాయుడు,నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),చంద్రశేఖర్‌నాయుడు,మన్యం శివ,మల్లికార్జున, బీదం గురునాథ్ యాదవ్,జెనిబి ఈశ్వర్ నాయుడు,కె.రాజ్ కుమార్,శ్రీకాంత్,జి.వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు పండుగ మహానాడుతో పులకించిన మదనపల్లె

## - ఎమ్మెల్యే జహా ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు
## - టిడిపి మహిళా నేత రాటకొండ భారతి హర్షం






మదనపల్లె (ప్రజా సీమ) : వర్చువల్ విధానంలో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మొదలైన పసుపు పండుగ మహానాడుతో మదనపల్లి పట్టణం పులకించింది.క్లస్టర్-4 సంబంధించి ఇంచార్జ్ సోమశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో 7,8,9,10,11,12,13,14,15 వార్డుల టిడిపి నాయకులు,కార్యకర్తలతో 9వ వార్డు పరిధిలోని పరిణయ ఫంక్షన్ హాల్ నందు మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై జండా ఆవిష్కరించి,నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సమావేశానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయమ్మ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 1,2 డిపోల గౌరవ అధ్యక్షులు యన్.నాగూర్ వలి (షో ఆఫ్ శీను),మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు,రాటకొండ శేఖర్ బాబు,బాబ్జి,నాదెళ్ల రమేష్,గిరీష్ కుమార్,రాజ్ కుమార్,రాజేష్,వేమయ్య,నూరి,నాగమణి, జయమ్మ,శ్రీరాములు,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాటకొండ భారతి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 10 సూత్రాల అమలులో భాగంగా ఈ ఏడాది మహానాడును టిడిపి అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు డిజిటల్ పద్ధతిలో నిర్వహణకు శ్రీకారం చుట్టారన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో సంబరాల అంబరాన్నంటాయని,పార్టీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్,ఇతర ప్రముఖుల ప్రసంగాలు పెద్ద స్క్రీన్లపై ప్రత్యక్షంగా తిలకించడం జరిగిందన్నారు.ఈ పసుపు పండగలో తెలుగుదేశం శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాయని ఆయన ప్రశంసించారు.నేడు రెండవ రోజు గురువారం ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానాడును నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ఎంతో అద్భుతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.రెండో రోజు ఇదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు పాల్గొని మదనపల్లికి అధినేత ప్రశంసలు అందేలా కృషి చేయాలని సూచించారు.

# ఎన్‌సీసీ శిబిరంలో మిట్స్ వర్శిటీ క్యాడెట్స్ ఉత్తమ ప్రతిభ

## - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ అభినందనలు





కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీకి చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు చిత్తూరులో మే 17 నుండి 26,2026వ తేదీ వరకు నిర్వహించిన ఎన్‌సీసీ ఏటీసీ-శ్రీశ్రీశ్రీ శిబిరంలో విశిష్ట ప్రతిభ కనబర్చారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ దేశభక్తి,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో ఫైరింగ్ శిక్షణ,అడ్డం కుల శిక్షణ,మ్యాప్ రీడింగ్,యుద్ధ నైపుణ్యాలు, ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఫైరింగ్ శిక్షణ ద్వారా ఆయుధాల వినియోగంపై అవగాహన కల్పించగా,అడ్డంకుల శిక్షణ ద్వారా శారీరక సామర్థ్యాన్ని పెంపొందించారు.మ్యాప్ రీడింగ్ కార్యక్రమంలో ప్రదేశాల గుర్తింపు,దిశా నిర్ధారణ వంటి నైపుణ్యాలను నేర్పించారు.మొత్తం 594 మంది క్యాడెట్లు పాల్గొన్న ఈ శిబిరంలో క్రమశిక్షణ,సమయపాలన మరియు జట్టు భావనలో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన మిట్స్ యూనివర్సిటీకి చెందిన 15 మంది క్యాడెట్లు తదుపరి శిబిరానికి ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు.ఈ శిబిరానికి కమాండింగ్ ఆఫీసర్‌గా కల్నల్ ఎన్.వి మోనిస్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా లెఫ్టినెంట్ కల్నల్ పి.లోగనాథన్ సేవలందించగా,చిత్తూర్ 35 (ఎ) ఆంధ్ర బెటాలియన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.శిబిరంలో ప్రతిభ కనబర్చిన ఎన్‌సీసీ క్యాడెట్లను మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల మరియు ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ నవీన్ కుమార్ అభినందించారు.

# బక్రీద్ నేపథ్యంలో కడపలో హై అలర్ట్..

## -పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలు




కడప జిల్లా ఎస్పీ నచ్చేకేత్ విశ్వనాథ్:కడప మే 27 (ప్రజాసేమ): వైఎస్సార్ కడప జిల్లాలో మే 28న జరగనున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇటీవల కడప నగరంలో చోటుచేసుకున్న ఘర్షణలు, ఉద్రిక్త వాతావరణం, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న రెచ్చగొట్టే పోస్టుల దృష్ట్యా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ కడప వన్ టౌన్, టూ టౌన్, తాలూకా, సైబర్ క్రైమ్, సి.కె దిన్నె పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి స్టేషన్‌లో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, పెండింగ్ కేసులు, పిటిషన్ల పరిష్కార విధానంపై సమీక్ష నిర్వహించి, ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా చట్టపరంగా వేగంగా పరిష్కరించాలని సంబంధిత సీఐలకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు వచ్చిన పలువురు పిటిషనర్లతో నేరుగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు .బక్రీద్ సందర్భంగా మసీదులు, ప్రార్థనా కేంద్రాలు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఘర్షణల తరహా సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రతి సున్నిత ప్రాంతంలో పోలీస్ పికెటింగ్, మొబైల్ పట్రోలింగ్ పెంచాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు, ఫేక్ మెసేజ్‌లు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డికి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో వన్ టౌన్ సీఐ చిన్న పెద్దయ్య, టూ టౌన్ సీఐ శ్రీహరి, తాలూకా సీఐ నరసింహ రాజు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

కడప/చెన్నూరు, మే 27 (ప్రజాసీమ):ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన5 నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధిస్తూ కడప ఫోక్సో కోర్టు తీర్పునిచ్చింది. చెన్నూరు మండలం కొక్కరాయపల్లికి చెందిన నిందితుడు గొడ్లవీటి ఈశ్వరయ్యపై విచారణ చేపట్టిన కడప ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.ఏ. సోమశేఖర్ ఈ కీలక తీర్పు వెలువరించారు.2022 లో జరిగిన ఘటనపై చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మినేని వేణుగోపాల్ వాదనలు వినిపించారు.సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది.ఈ కేసులో సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరిచి ప్రాసిక్యూషన్‌కు సహకరించిన కోర్టు కానిస్టేబుళ్లు గోపి, పుల్లయ్యలను చెన్నూరు ఇన్స్పెక్టర్ షేక్ చాంద్ బాషా అభినందించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఎన్టీఆర్ స్ఫూర్తితో మహానాడు విజయవంతం చేసిన పుల్లంపేట టీడీపీ నాయకులు





పుల్లంపేట (ప్రజాసీమ న్యూస్):స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆనవాయితీగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం ఈ సంవత్సరం ప్రత్యేక పరిస్థితుల్లో సాదాసీదాగా నిర్వహించబడింది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన ఇంధన పొదుపు పిలుపు మేరకు గ్యాస్, డీజిల్ వినియోగాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా పుల్లంపేట మండలంలో మహానాడు వేడుకలను క్లస్టర్ వారీగా నిర్వహించారు. మండలంలోని క్లస్టర్-8 మహానాడు కార్యక్రమం శ్రీనివాస కళ్యాణ మండపంలో, క్లస్టర్-9 కార్యక్రమం అప్పయ్య రాజుపేట కోదండరామాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాలకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి, ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కే.కే. చౌదరి, పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మమ్మ ముఖ్య అతిథులుగా హాజరై మహానీయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి, చుండు ఈశ్వరచంద్ర ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పోలూరు కృష్ణమ నాయుడు, నారాయణ నాయుడు, వెంకటరమణ నాయుడు, ఆరె సుధాకర్ నాయుడు, ఆదినారాయణ రెడ్డి, భీమశేఖర్ రెడ్డి, జి.కే. సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, మారోతు మల్లికార్జున, పచ్చాహారి, జంధ్యం సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, చవన అంజి, మల్లి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

# కాపునాడు అధ్యక్షులుగా పసుపులేటి లక్ష్మీకర



పీలేరు(ప్రజా సీమ):రాష్ట్ర కాపునాడు కార్యవర్గం ఆదేశాల మేరకు రాష్ట్ర కాపునాడు అధ్యక్షురాలు పిల్లా శ్రీదేవి చేతుల మీదుగా పీలేరు నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందుకున్న పీలేరు కు చెందిన పసుపులేటి లక్ష్మీకర రాయల్ బుధవారం మదనపల్లిలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పసుపులేటి లక్ష్మీకరణ రాయల్ మాట్లాడుతూ ఈ పదవి తనకు అలంకరణ కాదని మరింత బాధ్యత పెరిగిందని, పీలేరు నియోజకవర్గం లో ఉన్న కాపు సోదరులకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని అంతేకాకుండా నా వంతు కృషి చేస్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవర్గంలో కాపునాడు సంఘాన్ని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు కుమార్ జిల్లా అధ్యక్షులు కొట్టే శివ కుమార్ రాష్ట్ర నాయకులు సరిత నాగరాజు గారు తదితరులు పాల్గొన్నారు.

# కిషోరి బాలికల నెలసరి పరిశుభ్రత,పౌష్టికాహార లోపం


## - బాలికల ఆత్మవిశ్వాసంపై ప్రతికూల ప్రభావం
## - పోర్డ్ సంస్థ అధ్యక్షురాలు జల్లా లలితమ్మ వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లాలో పోర్డ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వే ఆధారంగా కిషోరీ బాలికల నెలసరి పరిశుభ్రత,పౌష్టికాహార లోపం,చదువులో తలెత్తుతున్న ఇబ్బందులు,ఆరోగ్య సమస్యలు ఆందోళనకర స్థాయిలో ఉన్నట్లు గుర్తించబడిందని పోర్డ్ సంస్థ అధ్యక్షురాలు జల్లా లలితమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అవగాహన లోపం,పేదరికం,పరిశుభ్రమైనశానిటరీ ప్యాడ్ల అందుబాటు లేకపోవడం,టాయిలెట్ సౌకర్యాల కొరత కారణాలతో బాలికలు అనేక శారీరక,మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. నెలసరి సమయంలో సరైన పరిశుభ్రత పాటించకపోవడం వల్ల రక్తహీనత,ఇన్‌ఫెక్షన్లు,బలహీనత వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. అదేవిధంగా పౌష్టికాహార లోపం కారణంగా బాలికల ఎదుగుదల,విద్య, ఆత్మవిశ్వాసంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ముఖ్యంగా పాఠశాలల్లో వాష్‌రూమ్ సౌకర్యాల లేమి,అపోహలు,సిగ్గు కారణంగా కొంతమంది బాలికలు పాఠశాలకు హాజరు కావడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సంస్థలు,మహిళా సంఘాలు, పాఠశాలలు,ప్రభుత్వ శాఖలు సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఐసిడిఎస్,ఆరోగ్య శాఖ,విద్యాశాఖ,గ్రామస్థాయి సంస్థలతో కలిసి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కిషోర బాలికలకు నెలసరి పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించడం, పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలలో శానిటరీ ప్యాడ్ల పంపిణీ,ఐరన్,ఫోలిక్ యాసిడ్ మాత్రలు పోషకాహార సరఫరా పెంపు పాఠశాలల్లో ప్రత్యేక టాయిలెట్,నీటి సౌకర్యాల ఏర్పాటు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు శిక్షణ,ఆరోగ్య పరీక్షలు,రక్తహీనత నిర్ధారణ శిబిరాలు నిర్వహించడం. బాలికల చదువుకు అంతరాయం కలుగకుండా పాఠశాల స్థాయిలో సహాయక వాతావరణం కల్పించడం కోసం,జిల్లాస్థాయిలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక,స్పష్టమైన విధి విధానాలు రూపొందించడం అత్యంత అవసరమన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు సమన్వయ కమిటీల ఏర్పాటు,నిరంతర పర్యవేక్షణ,డేటా సేకరణ,అవగాహన కార్యక్రమాల ద్వారా కిషోరీ బాలికల ఆరోగ్యం,విద్య మరియు భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాది వేయవచ్చునని,పోర్డ్ అధ్యక్షురాలు జల్లా లలితమ్మ ఆకాంక్షించారు.

# బలిజ,కాపుల అభ్యున్నతే కాపునాడు ముఖ్యఉద్దేశ్యం

## - రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయ ప్రసాద్ స్పష్టం
## - అన్నమయ్య జిల్లా నూతన కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక





మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలిజ,కాపుల సంక్షేమమే కాపునాడు సంక్షేమ సంఘం ముఖ్యఉద్దేశ్యమని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని అమ్మచెరువుమిట్ట,రంగనాథ పెట్రోల్ బంక్ వెనక గల ఓ ఫంక్షన్ హాల్ నందు అన్నమయ్య జిల్లా కాపునాడు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 7 కమిటీలను ఎంపిక చేసి అందులో మొత్తం 63 మంది సభ్యులను నియమించి నియామక పత్రాలను అందజేయడం జరిగిందశారు. ఈ సందర్భంగా ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పిల్లా వెంకటేశ్వరరావు ఆశయాలకు అనుగుణంగా ఆమె కుమార్తె పిల్లా శ్రీదేవి సహకారంతో పనిచేస్తున్నామన్నారు. కాపు,బలిజల శ్రేయస్సు వారి హక్కుల కోసం కాపునాడు అవిరాళ కృషి చేస్తోందన్నారు. కాపు,బలిజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ చూపాలన్నారు. అదేవిధంగా నూతన కమిటీలకు ఎన్నికైన సభ్యులు కాపు,బలిజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం కాపునాడు సభ్యురాలు పిల్లా శ్రీదేవి మాట్లాడుతూ తన తండ్రి స్థాపించిన కాపునాడు సంఘం అన్నమయ్య జిల్లా నూతన కమిటీలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఇదే తరహాలో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేసి కాపునాడును బలోపేతం చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాము సమతం రాయలసీమ అధ్యక్షులు,సరితా నాగరాజు,బుక్కసం శ్రీనివాసులు కడప జిల్లా సెక్రటరీ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,సర్దార్ ప్రభాకర్,శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహదాత కాలువవల్లి కృష్ణమూర్తి,ప్రొఫెసర్ మునిరత్నమయ్య,నరసయ్య,లంకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహానాడు వేడుకలు

## - టిడిపి శ్రేణులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా






మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గంలో మహానాడు - 2026 సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం పట్టణంలోని శ్రీరస్తు కల్యాణ మండపంలో 7 క్లస్టర్ ఇంచార్జ్ కదిరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ల అనే నిదానంతో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ బాబు,ఇతర ప్రముఖుల ప్రసంగాలను శ్రద్ధగా ఆలకించి భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం రెండో రోజు సైతం మహానాడులో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నాదేళ్ల అరుణ్ తేజ,శ్రీరాములు,కొప్పల హరినాథ్,జాఫరన్నీషా,రవి నాయక్,నాగరాణి,మధుమిత,బోనాసి జాన్ బాబు,రామకృష్ణ,సీనియర్ తెలుగుదేశం నాయకులు రేగడి ప్రసాద్ కుమార్,దుబ్బిగాళ్ల భాస్కర్,ప్రవీణ్ రాయల్,తోట పద్మావతమ్మ,గౌస్ అజామ్,ఎం.రెడ్డెమ్మ,ప్రమీలమ్మ,ఎం.రాధ,సైదా,లతీఫ్,లక్ష్మీదేవి,మల్లికా,కళ్యాణి మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కొల్లాపూర్ అమ్మవారి జాతర

## - హాజరైన వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున
## - 300కుపైగా జ్యోతులు సమర్పించిన భక్తులు





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి రూరల్ మండలం,ఎగువ కురవంకలో ఎరుకల జాతి కుల దైవమైన శ్రీ కొల్లాపూర్ అమ్మవారి జాతరను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న మహిళలు 300 పైగా జ్యోతులు సమర్పించి అమ్మవారి నుండి మొక్కులు తీసుకున్నారు. ఈ జాతరను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం అధ్యక్షులు,వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున తన కులస్తులతో కలిసి ఆలయానికి వెళ్లి కొల్లాపూర్ అమ్మతల్లిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ముందు జంతుబలి ఇచ్చి మొక్కులు తీసుకున్నారు. స్థానిక భక్తులతో కలిసి ఆలయం ముందు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎగువ కురవంక ప్రజలు,ఎరుకల జాతి కులస్తులు శ్రీ కొల్లాపూర్ అమ్మతల్లిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారని,మహిమగల,ప్రసిద్ధి చెందిన శ్రీ కొల్లాపూర్ అమ్మ తల్లి స్థానికులకు అన్నివిధాలుగా మంచి చేస్తుందని భావిస్తున్నట్లు ఆవుల మల్లికార్జున పేర్కొన్నారు. తమ కుల దైవమైన శ్రీ కొల్లాపూర్ అమ్మ తల్లి జాతరను అందరూ కలిసిమెలిసిగా పాల్గొని విజయవంతం చేయడం సంతోషమని కొనియాడారు. ఎంతో వైభవంగా జరిగిన ఈ జాతర కార్యక్రమంలో ఎరుకల కుల పెద్దలు,బంధువులు, స్నేహితులు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# గుండాల రామయ్య ను పరామర్శించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.



రైల్వే కోడూరు ( ప్రజాసీమ ): రైల్వేకోడూరు కు చెందిన గుండాల రవికుమార్ తండ్రి గుండాల రామయ్య న్యూరో సంబంధిత సమస్యతో ఇటీవల రవి న్యూరో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆసుపత్రికి చేరుకొని రామయ్యను పరామర్శించారు, అనంతరం వైద్యులతో మాట్లాడి అయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ద్వజారెడ్డి వెంట వెంకటరెడ్డి పల్లె సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీ నూక మహేశ్వర్ రెడ్డి, మల్లు కృష్ణారెడ్డి ఉన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు కృషి

## - విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ

## - 6వ క్లస్టర్ పరిధిలో ఘనంగా మహానాడు వేడుకలు

మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి పట్టణం, ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం 6వ క్లస్టర్ పరిధిలో మహానాడు కార్యక్రమాన్ని బుధవారం పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు మేరకు 6వ క్లస్టర్ పరిధిలో ఉన్న టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఈ మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారు.విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ మధుబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.తొలుత జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో జరిగిన మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ ద్వారా టీవీలో తిలకించారు.ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ తెలుగువారి



ఆత్మగౌరవం పేరిట స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజారంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు.కూటమి పాలనలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తోందన్నారు.ఇందులో భాగంగా జై తెలుగుదేశం,జై జై చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.త్యాగరాజు వీధి,అప్పారావు వీధి,నెహ్రూ బజార్,చిత్తూరు బస్టాండ్,ఈశ్వరమ్మ కాలనీ,హెచ్.పీ గ్యాస్ గోడౌన్,శేషు మహల్ ఏరియా,చెంబకూర్ రోడ్డు,కొత్త ఇండ్లు,రంగారెడ్డి కాలనీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ మహానాడు కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంటికొండ వెంకటేష్,లక్ష్మీదేవి,గండికోట గణేష్ బాబు,పూల మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండె చప్పుడు స్వర్గీయ ఎన్టీఆర్


## - మహానాడు వేళ కొనియాడిన టిడిపి నేత నాగూర్ వలి



మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగువారి ఆత్మగౌరవం పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి సుపరిపాలన అందించిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.బుధ వారం 7వ క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో సుభాష్ రోడ్డు లోని పరిణయ ఫంక్షన్ హాల్ నందు మహానాడు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఆయనతోపాటు ఎన్టీఆర్ విగ్రహానికి నాగూర్ వలి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబులు పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ,రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు.క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగుదేశం పార్టీని తీర్చిదిద్దారన్నారు.రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు,మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు.మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మహానాడును పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.టిడిపి పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ,మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో బక్రీదును జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలి

## - కాంగ్రెస్ మైనార్టీ నాయకులు డాక్టర్ ఎస్.కె బాషా




మదనపల్లె (ప్రజా సీమ) : హిందూ,ముస్లిం సోదరులు పరస్పరం గౌరవించుకుంటూ బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా ఆకాంక్షించారు.బుధవారం ఆయన తన కార్యాల యంలో మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశం విభిన్న సంస్కృతులకు,మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. హిందూ ముస్లిం ఐక్యత,సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని కోరారు.?పండుగ దినాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,పరస్పర గౌరవంతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.బక్రీద్ పండుగ త్యాగానికి,భక్తికి,కరుణకు చిహ్నమని,ఈ పండుగ సమాజంలో శాంతిని,సోదర భావాన్ని మరింత పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు.?ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటూ,రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెనగలూరు లో పసుపు పండుగకు బ్రహ్మారథం

## - మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహానాడు వేడుక







పెనగలూరు (ప్రజా సీమ):పెనగలూరు మండలంలో బుధవారం జరిగిన మహానాడు కార్యక్రమం వర్చువల్, హైబ్రిడ్ విధానంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మహానాడు ప్రారంభించారు. సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మాట్లాడిన ప్రసంగాలను ఏర్పాటుచేసిన భారీ ఎల్ ఈ డి స్క్రీన్ ల ద్వారా టిడిపి నాయకులు కార్యకర్తలు వీక్షించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ. దివంగతమాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు తెలుగు దేశం పిలుస్తుంది రా కథలిరా అంటూ తెలుగుదేశం దేశం పార్టీని స్థాపించి నిరుపేద అట్టడుగు బలహీన వర్గాలకు చేయూతనందించి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు మంత్రి నారాలోకేష్ ప్రజలకు అవసరమైన పథకాలను అందిస్తూ వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు ఆదర్శాలకు కట్టుబడి ముందుకు నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవికుమార్, మండల ఉపాధ్యక్షులు నాగినేని రాంప్రసాద్, షేక్ షామీర్ భాష, తాటిపోయిన ధన, కాకి శ్రీరామ్,కోలా మురళి మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వైఎస్సార్సీపీ ముఖ్య నేతలతో జగన్ విస్తృతస్థాయి సమావేశం

## - హాజరైన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

## - నిస్సార్ అహమ్మదుకు మాజీ సీఎం ఆత్మీయ పలకరింపు






మదనపల్లె (ప్రజా సీమ) : కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చెందిందని,మాజీ సిఎం, వైసిపి ఆదినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన దిశానిర్దేశం ప్రకారం ప్రజలలోకి వెళ్ళి సిఎం చంద్రబాబునాయుడు పాలన ఎండగడతామని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.బుధవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో వెన్నుపోటుకు రెండేళ్లు బుక్‌లెట్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు,అధికారంలోకి వచ్చిన తర్వాత మారిన మాటలు,రాజకీయాల్లో జరిగిన పరిణామాలపై విడుదల చేసిన బుక్‌లెట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిందని ఆయన అన్నారు.సమావేశం అనంతరంనిస్సార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సూచనలు, ఆదేశాలు ప్రకారం ప్రజలలోకి వెళ్తామని వివరించారు.ముఖ్యంగా ఏపీలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, చంద్రబాబునాయుడు కుట్ర రాజకీయాలు అందరికీ తెలుసు అని ప్రజలలోకి విస్తృతంగా వెళ్ళి అడ్డుకుంటామన్నారు.జగన్మోహన్ రెడ్డి సూచనల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోటీల నిలబడతామన్నారు.ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా నిలిచిందన్న నమ్మకం,నమ్మకం కలిగే విధంగా కార్యకర్తలకు తోడుగా ఉంటామని వివరించారు.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సూచనలు,సలహాలు,ఆదేశాలు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త, నాయకుడికి చేరే విధంగా సమావేశాల ద్వారా తెలియజేస్తామని అన్నారు.నిస్సార్ అహమ్మదుకు మాజీ సీఎం జగన్ ఆప్యాయ పలకరింపు మంగళవారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కలవడం జరిగింది.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి,యోగక్షేమాలు తెలుసుకున్నారు.ప్రజలకు చేరువగా చేపట్టిన పార్టీ కార్యక్రమాలపై అభినందించారు.కూటమి ప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి ముందుండాలని సూచించారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు జరుపుకోవాలి

## - జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : త్యాగానికి,సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలతో,అత్యంత వైభవంగా జరుపుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర,సోదరీమణులందరికీ ఆయన హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని ఎస్పీ వెల్లడించారు.పండుగ వేళ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లాలోని పోలీస్ అధికారులను సిబ్బందిని ఆయన ఆదేశించారు.జిల్లాలోని ప్రధాన మసీదులు,మదరసాలు,ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశామని,ముఖ్యంగా సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు.పండుగ పూట ఎలాంటి అపోహలకు,ఉద్రిక్తతలకు తావివ్వకుండా స్థానిక స్థాయిలో ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు.మరోవైపు సామాజిక మాధ్యమాలపై పోలీస్ శాఖ ప్రత్యేక పర్యవేక్షణ ఉంచిందని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.వాట్సాప్,ఫేస్‌బుక్,ఎక్స్ (ట్విట్టర్),ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక వేదికల్లో సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా గానీ,శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా గానీ అభ్యంతరకర పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇందుకోసం సోషల్ మీడియా విభాగాన్ని 24 గంటలపాటు అప్రమత్తం చేశామన్నారు.

## తెలుగుదేశం మహానాడు - 2026 కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి

### -టిడిపి కార్యాలయంలో జెండా వందనం..
### -ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు





రైల్వే కోడూరు (ప్రజాసీమ): తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్న కార్యక్రమం రైల్వే కోడూరు లో ఘనంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఆధ్వర్యంలో 11 క్లస్టర్లలో వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలుగు తమ్ముళు ఉత్సాహంగా పాల్గొన్నారు. కోడూరు పట్టణ పరిధిలోని రాఘవరాజాపురం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మూడవ క్లస్టర్ కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల వెంకటేష్ పర్యవేక్షణలో దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు ముక్కా రూపానంద రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మహానాడు సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసిన ముక్కా రూపానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రజల ఆశయాల కోసం నిరంతరం పనిచేసే ఉద్యమ పార్టీ అని పేర్కొన్నారు. కార్యక్రమానికి టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరై యువతలో నూతనోత్సాహాన్ని నింపడం విశేషంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ టిడిపి కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించేందుకు పార్టీ కార్యాలయంలో ప్రత్యేక డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని తెలుగు తమ్ముళ్లు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ 44వ మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని 11 క్లస్టర్ల పరిధిలో ఈకార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే మహానాడు కార్యక్రమాలను కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు దేశంలోనే ప్రజల ఆదరణ పొందిన శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో ముందుకు తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నారని కొనియాడారు.

# పట్టపగలు వీధిలైట్లు


### – నెగ్గిపూడి పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ,ప్రజల సొమ్ము దుర్వినియోగం



పెనుమంట్ర :(ప్రజా సీమ): మే 27: మండలంలోని నెగ్గిపూడి గ్రామ చించినాడ కాలువ గట్టు వీధిలైట్లు 24 గంటలుగా పట్టపగలు సైతం వెలుగుతుండడం పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ నిధులు, గ్రామ ప్రజలు లక్షల రూపాయలు ఇంటి పన్నులు చెల్లిస్తుండగా,పట్టపగలు లైట్లు వెలుగుతుంటుంటే నెలకు వేలాది రూపాయలు కరెంట్ బిల్లు, విద్యుత్ లైట్లు,సామాగ్రి త్వరగా పాడేపోవడం మరలా విద్యుత్తు పరికరాల కొనుగోలు పేరుతో విద్యుత్ సామాగ్రి రూపేనా దుర్వినియోగం అవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి స్థానికంగా లేకుండా,గోదావరి నది దాటిన ప్రక్క జిల్లాలో నివాసం ప్రధాన కారణంగా ప్రజలు గగ్గోలు. పారిశుధ్యం కార్మికుల పేరుతో వ్యక్తిగత పనులకు కొందరు సిబ్బందిని వాడుకోవడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. మండలాధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుని పంచాయతీ నిధులు, ఆదాయాలను పరిరక్షించాల్సిందిగా, పారిశుధ్యం మెరుగుదలకు కృషి చేయాల్సిందిగా కోరుతున్నారు

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నెల్లూరు,(ప్రజా సీమ): మే 27 : జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. దానధర్మాలకు, త్యాగాలకు ప్రతీకగా నిలిచే పండుగల్లో బక్రీద్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, జిల్లాలోని ముస్లింలందరూ భక్తి శ్రద్ధలతో ఆనందంగా బక్రీద్ పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండి అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.



# మన జెండా అంజెండా పసుపు జెండా

**- పసుపు జెండా మనకు అండా దండా - ఊరు వాడ ఎగిరిన పసుపు జెండా**
**- మహానాడు కు తరలిన పసుపు సైన్యం - పసుపు జెండా అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా - రాజంపేట నియోజకవర్గంలో అంబరాన్ని అంటిన మహానాడు సంబరాలు**
**- ఆత్మగౌరవం కి పుట్టినిల్లు టిడిపి - అందులో సభ్యునిగా ఉండడం అదృష్టం**
**- కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట - తెలుగుదేశం పార్టీతో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి. - వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ గారికి ఘనంగా నివాళులర్పించిన చమర్తి**
**- రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**





రాజంపేట (,ప్రజా సీమ)మన పార్టీ మన జెండా,మన పార్టీ పండుగ మహానాడు పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ,రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ కలిసి మహానాడు పండుగ వేడుకలు జరుపుకోవడంతోపాటు భవిష్యత్తులో రాజంపేట అభివృద్ధికి కలిసి నడుద్దామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నాడు ప్రతిష్టాత్మక తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలకు ఆయన రాజంపేట పరిధిలోని పలు క్లస్టర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే ఒక పార్టీ కాదని అది ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది నమ్మకమైన కార్యకర్తల ఉమ్మడి కుటుంబమని,అలాంటి కుటుంబంలో సభ్యుడైన తనకు ఎంతో ఆనందంగా ఉందని,తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీలో కొనసాగుతున్న ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం ఉంటుందని,ప్రతి కార్యకర్తకు అటువంటి గౌరవం ఇవ్వడం ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఆయన తెలియజేశారు. సామాన్య కుటుంబంలో పుట్టిన కార్యకర్తలకు కూడా సముచిత స్థానం కల్పించడం తెలుగుదేశం లోనే సాధ్యమని,సామాన్య రైతు కుటుంబాలలో జన్మించిన వారికి కూడా దేశం గర్వించదగ్గ నాయకులుగా తయారుచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం అని,దేశానికి జాతీయ జెండా ఎంత అవసరమో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ జెండా అంతే అవసరమని ఆయన తెలియజేశారు. మహానాడు పండుగకు హాజరవుతున్న ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యులకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అధేవిధంగా రెండు రోజులు పాటు జరిగే వేడుకలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దిశా నిర్దేశంతో ప్రతి నాయకుడు కార్యకర్త రాష్ట్ర భవిష్యత్తుకు మంచి జరిగేలా కలిసి ముందుకు నడుద్దామని,ముఖ్యంగా కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేసే తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న ప్రతి ఒక్కరు పార్టీ సిద్ధాంతాలను ఆశయాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గొప్ప నాయకులు కార్యకర్తలు ఉన్నారని,అందరం కలిసి తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని బలపరిస్తూ భవిష్యత్తులో రాబోయే అన్ని ఎన్నికలలోను ప్రతి గ్రామంలో పసుపు జెండా ఎగిరేలా కలిసి ముందుకు నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి విషయంలో రాజంపేటలో అతి త్వరలోనే అభివృద్ధి సంక్షేమంతో పాటు నిరుద్యోగ యువతకు భరోసా కల్పించేలా కార్యక్రమాలు ఉంటాయని,మంచి జరగాలన్నా,అభివృద్ధి కావాలన్నా,కార్యకర్తకు భరోసా కావాలన్నా తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని తెలియజేశారు



**కదం తొక్కిన తెలుగు తమ్ముళ్ళు**

రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 10 క్లస్టర్లలో మహానాడు వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు హాజరవడంతో పాటు ఊరు వాడా కదలి తమ పండుగ నిర్వహించుకునేందుకు ఎంతో ఉత్సాహంగా తెలుగు తమ్ముళ్లు కదిలారు. అటు వయసుతో తేడా లేకుండా ప్రతి ఒక్క కార్యకర్త పసుపు జెండాను చేత పట్టుకొని,తలకు పసుపు తలపాగా చుట్టుకుని,జై తెలుగుదేశం అనే నినాదంతో మహానాడు కార్యక్రమానికి హాజరైన తీరు అందరిని అమితంగా ఆకట్టుకున్నాయి. అలాగే మహానాడుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ హాజరు నమోదు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీలో తమ అనుభవాలను,సాధించిన విజయాలను,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి ఎన్టీ రామారావు పార్టీ పెట్టినప్పటి సంఘటనలను,నేడు చంద్రబాబు సారథ్యంలో కొనసాగుతున్న అభివృద్ధి ఫలాలను,నారా లోకేష్ సారథ్యంలో కార్యకర్తలకు ఇస్తున్న భరోసాల పట్ల తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

**మహానాడులో మహా రుచులు**

తెలుగుదేశం పార్టీ మహానాడు అంటేనే మహానాడులో ఉండే ఉండే వంట రుచులు కూడా అంతే ప్రాధాన్యత పొందుతాయి. అందుకు ఏమాత్రం తగ్గకుండా రాజంపేట నియోజకవర్గంలో జరిగిన 10 క్లస్టర్లలో మహానాడు మహా రుచులు అటు కార్యకర్తలకు మంచి రుచిని అందించాయి. రకరకాల వంటలతో అమితమైన రుచులతో అన్ని రకాల వంటలతో మహానాడుకు హాజరైన నాయకులకు కార్యకర్తలకు మరోసారి మహానాడు మహా రుచినీ చూపించారని పలువురు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మొత్తానికి మహానాడును డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మహానాడుకు ఏమాత్రం తప్పకుండా రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అన్ని రుచులతో రుచికరమైన భోజనంతోపాటు,మహానాడు మజా ఏంటో సామాన్య కార్యకర్తలకు కూడా తెలిసేలా ఏర్పాట్లు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర/ పార్లమెంట్/ నియోజకవర్గ / మండల/ గ్రామ/ బూత్/ నాయకులు/ కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## ఎండాకాలం ఫ్రిడ్జ్‌లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ పెట్టేవారికి షాకింగ్ న్యూస్ - వారికైతే మరణం గ్యారెంటీ!

ఈ రోజుల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకం విపరీతంగా పెరిగింది. సీసా బాటిళ్లతో కూడిన వాటర్ బాటిళ్లు మార్కెట్లో చాలా రకాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ, ఎక్కువమందీ ఇంట్లో ఫ్రిజ్‌లో ప్లాస్టిక్ బాటిళ్లనే ఎక్కువగా వాడతారు. దీనికి కారణం, సీసా బాటిళ్లను తీసుకోవడం చాలా ఖరీదైనది. అలాగే వాటిని తీసుకున్న తరువాత కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే అవి పగిలిపోతాయి. కానీ ప్లాస్టిక్ బాటిళ్ల ధర చౌకగా ఉంటుంది. కింద పడ్డ కూడా అంత సులభంగా పగలవు. అందుకే ఎక్కువ మంది వీటిని వినియోగించడానికి ట్రై చేస్తుంటారు. కానీ ఈ ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం కొన్ని ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది. అవి మన ఆరోగ్యంపై ప్రతికూలమైన ప్రభావాన్ని చూపిస్తాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం రండి. ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం వల్ల వచ్చే ప్రమాదాలు ప్లాస్టిక్ బాటిళ్లను ప్రస్తుత కాలంలో ఎన్నో రసాయనాలు వాడి తయారు చేస్తున్నారు. వాటి మనం ప్రతిరోజూ వాడే విధానం, వాటిలోని రసాయనాలు కరిగి మన శరీరంలోకి చేరే అవకాశం ఉంటుంది. అలాగే అందులోని బ్యాక్టీరియా, ప్రమాదకరమైన ప్లాస్టిక్ కణాలు అంతా మన శరీరంలోకి చేరి.. ప్రమాదకరమైన క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడే అవకాశాన్ని సృష్టిస్తాయి. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లను వాడడం అనేది అత్యంత జాగ్రత్తగా చేయాల్సిన ప్రక్రియ. ప్లాస్టిక్ బాటిళ్లను వాడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: బాటిళ్లను తరచూ మార్చడం: ఫ్రిజ్‌లోని ప్లాస్టిక్ బాటిళ్లను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. ఒకే బాటిల్‌ను చాలా కాలం వాడడం వల్ల, అది మురికితో నిండిపోతుంది. అలాగే అందులో బక్టీరియా పెరుగుతుంది. అలాగే, ప్లాస్టిక్ బాటిళ్లలోని రసాయనాలు నీటిలోకి లీక్ అవటం వల్ల.. అందులోని ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు శరీరంలోకి ప్రవేశించవచ్చు. ఎన్ని రోజుల్లో ప్లాస్టిక్ బాటిళ్లు మార్చాలంటే సాధారణంగా, ప్లాస్టిక్ బాటిళ్లను 6 నెలలలోపు మార్చడం మంచిది. కొన్ని అధిక నాణ్యత కలిగిన ప్లాస్టిక్ బాటిళ్లు 12 నెలల వరకు వాడొచ్చు. అయితే, బాటిల్ పగిలిపోయినట్లయితే, దుర్వాసన వచ్చిందని గమనిస్తే వెంటనే మార్చాలి.

గ్లాస్ మరియు స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు

గ్లాస్ వాటర్ బాటిళ్లు, సాధారణంగా, 2-3 సంవత్సరాల పాటు ఉపయోగించవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు కూడా 2 సంవత్సరాల తర్వాత కచ్చితంగా మార్చాల్సిన అవసరమైతే ఉంటుంది. ఇవి స్థిరమైన పదార్థాలతో తయారు కావడంతో పాటు తొందరగా పాడవకపోవడంతో వాటిని ఎక్కువగా కాలం వినియోగించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ప్రతిరోజూ శుభ్రం చేయడం బాటిళ్లను సరైన పద్ధతిలో శుభ్రం చేయడం చాలా ముఖ్యం. ప్రతి రోజు వాటిని వేడి నీటి మరియు సబ్బుతో శుభ్రం చేయడం వల్ల అందులో బక్టీరియా పెరుగుదలను నివారించవచ్చు. శుభ్రతను పాటించడం వలన బాటిల్ శుభ్రంగా ఉండడంతో పాటు అందులో పోసే నీరు కూడా పరిశుభ్రంగా ఉంటుంది. ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయాలు: గ్లాస్ బాటిళ్లు: గ్లాస్ బాటిళ్లను ఉపయోగించడం చాలా మంచి ప్రత్యామ్నాయం. ఇవి లీకేజి సమస్య లేకుండా, ఆరోగ్యానికి ప్రమాదకరం కాని పదార్థాలను విడుదల చేయవు. స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు: ఇవి కూడా మంచి ఆప్షన్. ఇవి దృఢంగా ఉండి, ఎక్కువ కాలం వాడటానికి సరైనవి. ఇవి పగిలిపోవడం లేదా లీక్ అవడం చాలా అరుదు. తగిన జాగ్రత్తలు ప్లాస్టిక్ బాటిళ్లలో నీటి నిల్వ చేయడానికి, మంచి నాణ్యత కలిగిన బాటిళ్లను మాత్రమే తీసుకోవడం మంచిది. బాటిళ్లను మూసివేసి ఉంచుకోవడం వల్ల బయట జంతువులు, ధూళి, కురుపులు వాటిలో చేరకుండా ఉంటాయి. సీసా లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లలోనే నీటి నిల్వ చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

## మండే ఎండలో ఈ షర్బత్ తాగితే చిటికెలో బాడీ కూల్ అయిపోతుంది

### రంజాన్ స్పెషల్ కూడా.. ఎలా చేసుకోవాలంటే

రంజాన్ మాసం చివరి దశకు వచ్చేసింది. మరికొన్ని రోజుల్లో ఈ రంజాన్ మాసం ముగిసిపోతుంది. మార్చి 31వ తేదీన రంజాన్ పండగ తరువాత ఈ మాసం గుడ్ బాయ్ చెప్పనుంది. అయితే ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. బయటికి వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఎండ వేడిమి తాళలేక రకరకాల పానీయాలు తయారు చేసుకోవడం, బయట తాగడం వంటివి చేస్తున్నారు. అయితే ఇప్పటికీ రంజాన్ పండగ కొనసాగుతున్న నేపథ్యంలో సమ్మర్? ప్రత్యేకమైన చల్లని, రిఫ్రెషింగ్ షర్బత్ తాగితే ఆ రుచి, ఆ చల్లదనం అద్భుతంగా ఉంటుంది. అలాగే సమ్మర్‌లో తాగడానికి ఇదే బెస్ట్ ఆప్షన్ అంట కూడా. ఇంట్లో ఉండే సాధారణ పదార్థాలతోనే మీ ఇంటి సభ్యులు సమ్మర్ మజా అనుభవించవచ్చు. అయితే, దీనిని తయారుచేయడానికి అవసరమైన పదార్థాలు మరియు తయారీ విధానం ఈ స్టోరీలో తెలుసుకుందాం.

షర్బత్ తయారీకి కావలసిన పదార్థాలు: పంచదార - 1 కప్పు నీళ్లు - పావు కప్పు పాలు - 4 కప్పులు కస్టర్డ్ పొడి - 1 టేబుల్ స్పూన్ పాలు (కస్టర్డ్ కోసం) - 2 టేబుల్ స్పూన్లు కుంకుమ పువ్వు - అర టీస్పూన్ యాలకుల పొడి - 1 టీస్పూన్ చియా సీడ్స్ - 1 టేబుల్ స్పూన్ బాదం, పిస్తా పలుకులు - 2 టేబుల్ స్పూన్లు.

రంజాన్ షర్బత్ తయారీ విధానం: రంజాన్ షర్బత్ తయారు చేసుకోవడానికి మొదటగా స్టవ్‌పై పాన్ పెట్టి అందులో పంచదారను వేసి, సిమ్ మంట మీద కరిగేలా బాగా కలపాలి. పంచదార కరిగి అందులో పొంగుల ద్వారా రంగు మారినప్పుడు, దానిలో పావు కప్పు నీళ్లు జోడించాలి. నీళ్లు వేసిన తర్వాత మిశ్రమాన్ని బాగా కలుపుతూ ఉంచాలి. అలానే కలుపుతూ బాగా ఉడికించుకోవాలి.

ఇప్పుడు మంటను సిమ్‌లో ఉంచి, పంచదార కరిగిపోయే వరకు..



ఒక గిన్నెలో కుంకుమ పువ్వును నానబెట్టుకోవాలి. ఆ తరువాత, పాలు కూడా ఈ మిశ్రమంలో జోడించి బాగా కలపాలి. పాలు మరియు పంచదార చక్కగా కలిసిపోయేలా 4-5 నిమిషాలు ఉడికించాలి. ఈ సమయంలో, ఒక చిన్న గిన్నెలో కస్టర్డ్ పౌడర్ తీసుకుని, 2 టేబుల్ స్పూన్ల పాలు వేసి కరిగించాలి. ఈ కస్టర్డ్ మిశ్రమాన్ని స్టవ్‌పై ఉడికే మిశ్రమంలో జోడించి, గట్టిగా కలుపుతుండాలి. ఈ మిశ్రమం తయారు చేస్తున్న సమయంలో ఎటువంటి గడ్డలు రాకుండా ఎప్పటికప్పుడు కలుపుతూ ఉండాలి. ఇప్పుడు కుంకుమ పువ్వును మరియు యాలకుల పొడిని కూడా ఈ మిశ్రమంలో జోడించి, ఇంకో 5 నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమాన్ని మరొక గిన్నెలో తీసుకొని, రూమ్ టెంపరేచర్‌కి రానివ్వాలి. ఆ తరువాత 2 గంటలు ఫ్రిడ్జ్‌లో వుంచాలి. ఫ్రిడ్జ్ నుండి తీసిన తర్వాత, చియా సీడ్స్ లేదా బేసిల్ సీడ్స్‌ని నీటిలో నానబెట్టుకుని, షర్బత్‌లో జోడించి బాగా కలపాలి. చివరగా, బాదం మరియు పిస్తా పలుకులతో గార్నిష్ చేసి, ఐస్ క్యూబ్స్ వేసి చల్లగా సర్వ్ చేసుకోవచ్చు. ఈ చల్లని, టేస్టీ దూద్ షర్బత్‌ను రంజాన్ పండుగ సమయంలో కానీ, సమ్మర్ లోనూ చాలా సులభంగా, తక్కువ సమయంలోనే రెడీ చేసుకొని ఆస్వాదించొచ్చు.

## తెలుగు వంటలు

## మన పూర్వీకులు తిన్నది ఇదే..



మనం ఇప్పటికీ మన పూర్వీకుల ఆరోగ్యం గురించి గొప్పగా చెప్పుకుంటుంటాం. బీపీలు, షుగర్ లు వంటి ఏ రోగాలు లేకుండా హాయిగా మన పూర్వీకులు జీవించడానికి ప్రధాన కారణం వారు తీసుకున్న ఆహారం. గట్టి ఆహారం తీసుకున్నారు కాబట్టే ముసలివయస్సులో ఎంతో యాక్టివ్ గా ఉంటేవాళ్లు. మన పూర్వీకులు తిన్న ఆరోగ్యకరమైన వంటకాల్లో మెంతికూర గట్టి పప్పు ఒకటి. ఇది పోషకాల గని అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. సాధారణ పప్పు కంటే ఇది కొంచెం గట్టిగా ఉండటం వల్ల దీనికి గట్టి పప్పు అని పేరు వచ్చింది. ఇది అన్నం, చపాతీ లేదా రోటీతో కలిపి తింటే చాలా రుచిగా ఉంటుంది. రుచికరమైన,ఆరోగ్యకరమైన మెంతికూర పప్పు తయారుచేయడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

మెంతికూర గట్టి పప్పు తయారీకి కావలసిన పదార్థాలు -కంది పప్పు - 1 కప్పు -మెంతికూర - 1 పెద్ద కట్ట -ఉల్లిపాయ - 1 మీడియం సైజు -టమాటో - 1 మీడియం సైజు -పచ్చిమిర్చి - 2-3 -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ -పసుపు - 1/2 టీస్పూన్ -కారం - 1/2 టీస్పూన్ -ధనియాల పొడి - 1/2 టీస్పూన్ -జీలకర్ర పొడి - 1/4 టీస్పూన్ -ఆవాలు - 1/2 టీస్పూన్ -జీలకర్ర - 1/2 టీస్పూన్ - ఎండుమిర్చి - 2 -కరివేపాకు - 1 రెమ్మ -నూనె - 2 టేబుల్ స్పూన్లు -ఉప్పు - తగినంత -నిమ్మరసం - కొద్దిగా.

మెంతికూర గట్టిపప్పు తయారీ విధానం -ముందుగా కంది పప్పును శుభ్రంగా కడిగి కనీసం 30 నిమిషాల పాటు నీటిలో నానబెట్టండి. ఇలా చేయడం వల్ల పప్పు త్వరగా ఉడుకుతుంది, రుచిగా ఉంటుంది. -తర్వాత నానబెట్టిన పప్పును కుక్కర్ లో వేసి తగినంత నీరు, కొద్దిగా పసుపు వేసి 3-4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించండి. పప్పు మెత్తగా ఉడకాలి. -ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి కొద్దిగా నూనె వేడి చేసి తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు వేయించండి. -ఇప్పుడు తరిగిన టమాటో ముక్కలు వేసి మెత్తబడే వరకు ఉడికించండి. తర్వాత తరిగిన మెంతికూర వేసి అది మగ్గే వరకు ఉడికించాలి. మెంతికూర బాగా మగ్గితే దాని చేదు రుచి తగ్గుతుంది. -ఉడికించిన పప్పును పప్పు గుత్తితో మెత్తగా మాష్ చేసి..మగ్గిన మెంతికూర మిశ్రమంలో వేయండి. కారం పొడి, ధనియాల పొడి, జీలకర్ర పొడి,రుచికి తగినంత ఉప్పు వేసి బాగా కలపండి. అవసరమైతే కొద్దిగా నీరు పోసి పప్పు గట్టిదనాన్ని సర్దుబాటు చేసుకోండి. -పప్పును మూత పెట్టి 5-7 నిమిషాలు తక్కువ మంట మీద మరిగించండి. ఇలా చేయడం వల్ల అన్ని రుచులు బాగా కలిసిపోతాయి.

## ఎగ్ బటర్ మసాలా..తిన్నారంటే మస్త్ మజా,ఎలా చేయాలంటే..



ఎగ్ బటర్ మసాలా తయారు చేయడానికి కావలసిన పదార్థాలు - గుడ్లు: 4 -కొత్తిమీర: కొద్దిగా - కసూరి మెంతి: 1 టీ స్పూన్ -కారం: 1 టీ స్పూన్ -ధనియాల పొడి: 1 టీ స్పూన్ -జీలకర్ర పొడి: 1/2 టీ స్పూన్ -గరం మసాలా: 1/2 టీ స్పూన్ -పసుపు: 1/4 టీ స్పూన్ -ఉల్లిపాయలు: 2 -టమాటాలు: 3 -అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ -ఫ్రెష్ క్రీమ్ (మీగడ): 2 టేబుల్ స్పూన్లు -జీడిపప్పు: 10-12 -పచ్చిమిర్చి: 2 -నూనె లేదా నెయ్యి: 2 టేబుల్ స్పూన్లు -బటర్: 2 టేబుల్ స్పూన్లు -చక్కెర: 1/2 టీ స్పూన్ -ఉప్పు: తగినంత

**ఎగ్ బటర్ మసాలా తయారీ విధానం**

-ముందుగా గుడ్లను బాగా ఉడికించి పొట్టు తీసి ఒక్కో గుడ్డును రెండు సమాన భాగాలుగా కోయాలి. మీరు కావాలంటే గుడ్డు సొనను తీసి పక్కన పెట్టుకోవచ్చు (దీనిని గ్రేవీలో వేసుకోవచ్చు). -తర్వాత వేడినీళ్లలో నానబెట్టిన జీడిపప్పును మిక్సీలో వేసి కొద్దిగా నీరు కలిపి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. -ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి అందులో నూనె లేదా నెయ్యి వేడి చేసి అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. -ఉల్లిపాయలు వేగిన తర్వాత..తరిగిన టమాటాలు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి టమాటాలు మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి,లేదంటే అడుగంటుతుంది. -టమాటాలు మెత్తగా ఉడికిన తర్వాత కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, పసుపు,పచ్చిమిర్చి వేసి బాగా కలపాలి. మసాలాలు నూనెలో కాసేపు వేగితే మంచి సువాసన వస్తుంది. -ఇప్పుడు తయారు చేసుకున్న జీడిపప్పు పేస్ట్ ను అందులో వేసి బాగా కలపాలి. ఇది గ్రేవీకి మంచి చిక్కదనాన్ని ఇస్తుంది. ఒక నిమిషం పాటు ఉడికించాలి. -ఇప్పుడు అవసరమైన మేరకు నీరు పోసి, గ్రేవీని మీకు కావలసిన చిక్కదనానికి తీసుకురావాలి. తర్వాత రుచికి తగినంత ఉప్పు వేసి కలపాలి. -గ్రేవీ మరిగిన తర్వాత బటర్ లేదా వెన్న, గరం మసాలా వేసి బాగా కలపాలి. వెన్న కరిగే వరకు ఉడికించాలి. -తర్వాత నలిపిన కసూరి మెంతి, కావాలనుకుంటే కొద్దిగా చక్కెర వేసి కలపాలి. చక్కెర వేయడం అనేది ఆప్షనల్.. కానీ ఇది రుచిని బ్యాలెన్స్ చేస్తుంది.


























Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma